# 45

# "ప్రభువా, మా కన్నులు తెరువుము!"

## (14:1-5)

ఆరాము రాజు[1] ఎలీషా విషయమై విచారము గలవాడైయున్నాడు ఎందుకంటె, ఇశ్రాయేలీయులకు విరోధంగా తాను చేసే ప్రతి కదలికను అతడు కనిపెట్టియున్నాడు. గనుక "రాజు అచ్చటికి గుఱ్ఱములను రథములను గొప్ప సైన్యమును పంపెను." "వారు రాత్రివేళ వచ్చి నలుదిశలను పట్టణమును చుట్టుకొనియున్నారు" (2 రాజులు 6:14). మరుసటి ఉదయము పెందలకడ, ఎలీషా సేవకుడు బయటికి వెళ్లినప్పుడు, "గుఱ్ఱములును రథములును గల సైన్యము పట్టణమును చుట్టుకొనియుండుట కనబడెను." అతడు త్వరగా లోపలికి వచ్చి, "అయ్యో ... మనము ఏమి చేయుదము?" అని కేక వేశాడు (15 వ.).

అందుకు ప్రవక్త యిలా బదులిచ్చాడు, "భయపడవద్దు, మన పక్షమున నున్నవారు వారికంటె అధికులైయున్నారు" (16 వ.). ఆ సేవకుడు (అతడు) దిగ్భ్రమచెంది ఉంటాడంటే ఆశ్చర్యం లేదు. శత్రు పక్షంగా వందలమంది ఉన్నారు, వారు కేవలం యిద్దరు మాత్రమే! అప్పుడు ఎలీషా యిలా ప్రార్థించాడు, "-యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుము." యెహోవా ఆ పనివాని కండ్లను తెరిచెను గనుక "వాడు ఎలీషా చుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను" (17 వ.).

ప్రకటన 12, 13ల్లో అపరిశుద్ధమైన ముగ్గురు పరిచయం చేయబడ్డారు: ఘటసర్పము, మృగము, మరియు అబద్ధ ప్రవక్త. వారి శక్తి, మరియు ప్రభావము (పలుకుబడి) తేటగాను, భయానకమైనదిగాను యోహాను చిత్రించాడు. "భూజనులందరు మృగమువెంట వెళ్లుచు ఆశ్చర్యపడుచుండిరి" అని అతడు నొక్కి చెప్పాడు (13:3బి). జన సమూహపు గానాన్ని అతడు రికార్డు చేశాడు: "ఈ మృగముతో సాటియెవడు? దానితో యుద్ధము చేయగలవాడెవడు?" (4బి వ.). "పరిశుద్ధులతో యుద్ధముచేయను వారిని జయింపను దానికి అధికారమియ్యబడినట్టు" మనం గమనించాం (7ఎ వ.). బాధింపబడిన క్రైస్తవుల అరుపులు వినకుండ, భూ వ్యాప్తంగా హతసాక్షుల రక్తమును చూడకుండ 13వ అధ్యాయంగుండా వెళ్లడం కష్టం.

నేను యోహాను దినాల్లో జీవించియుండినట్టయితే, నేను ఎలీషా సేవకునివలె ఉండియుండనగును: కేవలం శత్రువుకు ఉన్నట్టుగా కన్పించే పరిమితి బలగాలు. "అయ్యో, మనమేమి చేయుదము?" అంటూ కేకవేసేవాడినిగా నన్ను నేను ఊహించుకుంటాను. ఏలీషా సేవకునికి యివ్వబడిన అంతర్ దృష్టి నాకును అవసరమైయుండేదే: "భయపడవద్దు,

మన పక్షముననున్నవారు వారికంటె అధికులు." అలాటి దృక్పథమును యోహాను పాఠకులకు యివ్వడమే ప్రకటన 14 ఉద్దేశం.

14వ అధ్యాయపు సందేశం నేడు అవసరమైయుంది. మన చుట్టునున్న దుష్టత్వంచేత మనం ముంచివేయబడినట్టు కన్పించినప్పుడు, దేవుడు ప్రసాదించు దైవికమైన మూలాధారాలను చూచేలా మన కన్నులు తెరువబడాలి. "మన పక్షముననున్నవారు, వారికంటె అధికులైయున్నారు" అని మనమింకను గ్రహించవలసియుంది.

14వ అధ్యాయం సహజంగా మూడు భాగాలుగా విభజింపబడియుంది.[2] "మరియు నేను చూడగా" లేక దానికి సమానమైన పదాలతో[3] అది ఆరంభమౌతుంది. తాను చూచింది తన పాఠకులు చూడాలని యోహాను కోరుకున్నాడు. తన ప్రజలకొరకు దేవుడు దేనిని దాచియుంచాడో దాన్ని వారు చూచునట్లు వారి కన్నులు తెరవబడాలనేది అతని కోర్కె – అంతేకాదు వారి శత్రువులకు ఏమి దాచబడిందో కూడ వారు చూడాలనేది అతని ఆలోచనయైయుంది. ఈ పాఠంలో మనం తొలి భాగాన్ని చదువుతాం. తరువాత రెండు భాగాలను తరువాత పాఠంలో చదువుతాం.[4]

## "ప్రభువా, నిశ్చయమైన విజయాన్ని చూచేలా మా కన్నులను తెరువుము" (14:1)

13వ అధ్యాయంలో చిత్రింపబడినట్టు, భూమిని మృగం వశపరచుకున్న తీరునుబట్టి ఘటసర్పము బహుగా ఉప్పొంగియుండవచ్చు. భూమిమీద అంధకారము తన ప్రభుత్వాన్ని సాగించింది, మరియు దుష్టత్వం మనుష్యుల హృదయాల్లో నింపబడియుంది. మనస్సులేని బొమ్మలవలె[5] దేశంలోని జనాభా మృగము యొక్క ప్రతి ఆజ్ఞకు లోబడుతూ పోతుంది. అయినా, 14వ అధ్యాయపు ఆరంభంలో, లోయచుట్టునున్న పర్వతములు పరిసరం పరలోకపు సూర్యకాంతిచేత పైభాగం ప్రకాశవంతంగా చేయబడింది. ఆ అంధకారానికి పైగా గొఱ్ఱెపిల్ల తన ప్రజలతో కూడ విజయోత్సవంతో నిలిచియుంది! "మరియు నేను చూడగా,[6] ఇదిగో, ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతముమీద నిలువబడియుండెను ... నూట నలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి" (1ఎ వ.). (పేజీ 69 చూడు.)

ప్రకటనలో ముందుగా, ఈ దృశ్యంలోని పాత్రధారులను మనం చూచాం. గొఱ్ఱెపిల్ల, ప్రభువైన యేసు క్రీస్తేననుకో! ఏడు ముద్రలు వేసియున్న గ్రంథమును విప్పడానికి యోగ్యమైయున్న గొఱ్ఱెపిల్లగా ఆయన 5వ అధ్యాయంలో చిత్రింపబడ్డారు. 7వ అధ్యాయం చివరిలో, సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల ఎదుటను నిలిచియున్న మహా గొప్ప సమూహం ఉంది, వారు స్తోత్ర గానం చేస్తున్నారు. 6, 12, మరియు 13 అధ్యాయాలలో కూడ గొఱ్ఱెపిల్ల ప్రస్తావించబడ్డారు.

7వ అధ్యాయం తొలి భాగంలో 144,000 మందిని మనం కలిసికున్నాం, వీరు దేవుని ప్రజలకు[7] ప్రతినిధులుగా ఉన్నారని అనుకున్నాం. వారు నొసళ్లయందు ముద్రింపబడినవారు, నాశనకరమైన గాలులు వీచ మొదలుపెట్టినప్పుడు, వారు కాపాడబడతారని సూచింపబడింది. 14:1లో వారు జయముపొందినవారై యేసుతో సీయోను కొండమీద నిలిచినట్టు మనం చూస్తాం. "144,000"[8] అనే సింబాలిక్ సంఖ్య

తిరిగి 14వ అధ్యాయంలో చెప్పడంలో, 13వ అధ్యాయంలోని రెండు మృగాలు ఎంత భీకరమైనవిగా కన్పించినా, విజయమందు నమ్మకమైనవారందరు యేసుతో ఉంటారు. వారిలో ఏ ఒక్కడును నశించిపోడు అని 14వ అధ్యాయం నొక్కి చెప్పుతుంది!

7వ అధ్యాయంలోని 144,000 మంది తమ నొసళ్లయందు ముద్రగలవారై నట్టున్నారు; 14వ అధ్యాయంలో, గొఱ్ఱెపిల్ల నామమున, "ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడినవారైయున్నారు" (1బి వ.). ముద్రయు, నామమును రెండు వ్యత్యాసమైన సంగతులను సూచించవు, ఒకే సంగతిలోని రెండు విషయాలను సూచిస్తున్నాయి: ముద్ర కాపుదలను నొక్కి చెప్పుతుంది; పేరు సొంతగానితనాన్ని నొక్కి చెప్పుతుంది. 3వ అధ్యాయంలో జయించినవారికందరికి ప్రభువు యిలా వాగ్దానం చేశారు: "నా దేవుని పేరును, … నా క్రొత్త పేరును వానిమీద వ్రాసెదను" (12 వ.). ఆ వాగ్దానపు నెరవేర్పును 14వ అధ్యాయం సూచిస్తుంది. దేవుడు ప్రమాణం చేసినప్పుడు, నీవు దాన్ని నమ్ముకోవచ్చు.

14:1–5 పాత్రధారులను మనం ముందుగా కలిసికొనియుండవచ్చు, గాని యిక్కడ దృశ్యం క్రొత్తది: వారు "సీయోను పర్వతం మీద నిలిచియున్నారు." ప్రకటన గుండా మనం వస్తున్నప్పుడు, పాత నిబంధనతో పరిచయమున్నవారికి ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగియుండే అనేక సింబల్స్‌ను మనం ఎదుర్కొన్నాం. పాత నిబంధనలోని ఏ స్వరూపం కూడ సీయోను పర్వతమునకున్నంత అర్థ పుష్టి కలిగింది లేదు.

సీయోను, యెరూషలేము యొక్క ఈశాన్య దిశలో ఎత్తయిన చోటు, ఇశ్రాయేలీయు లందరి మీద రాజైన తరువాత దావీదు దాన్ని పట్టుకున్నాడు.[9] దేవాలయ నిర్మాణానికి తరువాత కాలంలో దావీదు దానిని ఎన్నిక చేసికొన్నాడు. యూదుని మనస్సుకు, సీయోను పర్వతము భూలోకమంతటిలో అతి పరిశుద్ధమైన చోటు, ఆ చోట దేవుడు తన ప్రజలతో కలిసికొంటాడు.[10] పాత నిబంధన యొక్క తరువాత రచనలలో, సీయోను నిరీక్షణకు గురుతుగా (సింబల్‌గా) నిలిచింది. రక్షణ సీయోనులోనుండి వచ్చును (కీర్తన 14:7 చూడు). విమోచకుడు సీయోనుతో సంబంధం గలవాడైయుంటాడు (యెషయా 59:20 చూడు).[11]

క్రొత్త నిబంధన రచయితలు ఆ సింబాలిజంను తీసికొన్నారు. తన పరిశుద్ధ పర్వతమైన "సీయోనులో" దేవుడు తన మెస్సీయకు కిరీటం ధరింపజేస్తాడని 2వ కీర్తన అంది (6 వ.). క్రొత్త నిబంధనలో, యేసు మృతులలోనుండి లేపబడి దేవుని కుడిపార్శ్వమునకు ఆరోహణమైనప్పటి సందర్భంలో, దైవప్రేరేపితులైన ప్రసంగీకులు కీర్తన 2ను కోట్ చేశారు (అపొ. 13:32–37). మండుచున్నట్టి సీనాయి పర్వతానికి తన పాఠకులు వచ్చియుండలేదు గాని అంటూ హెబ్రీయుల గ్రంథ రచయిత అన్నాడు,

> ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును … మీరు వచ్చియున్నారు (హెబ్రీయులకు 12:22, 23).[12]

ఈ లేఖన భాగంలో “సీయోను పర్వతము” “పరలోకపు యెరూషలేముతో” జతకూడియుంది. ప్రకటనలో ముందుగా, “పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణాన్ని” గూర్చి ప్రభువైన యేసు మాట్లాడారు (3:12). “యెరూషలేమను పరిశుద్ధ పట్టణాన్ని” గూర్చి 21వ అధ్యాయంలో మనం చదువబోతాం. (2, 10 వచనాలు చూడు.)

14వ అధ్యాయంలోని సీయోను “భూ సంబంధమైన చోటు కాదని,” అది “ఆత్మ సంబంధమైన వాస్తవమని” విదితమైయుంటుంది:[13] అక్కడ దేవుడు తన ప్రజలతో ఉంటాడు. అది విజయంపొందిన స్థలం!

“సీయోను పర్వతము” భూలోకంలో ఉందా? లేక పరలోకంలోనే ఉందా? అనే విషయంలో వ్యాఖ్యానకర్తలు విభజింపబడ్డారు.[14] పైగా, అది పరలోకమందే ఉన్నట్టయితే, ప్రశ్న ఒకటి మిగిలిపోతుంది: యోహాను దినాల్లో ఉన్న నమ్మకమైన క్రైస్తవులను[15] అది రెప్రెసెంట్ చేస్తుందా లేక నిత్యత్వమంతటిలో పరలోకపు దీవెనలను అనుభవించే క్రైస్తవులందరిని అది సూచిస్తుందా? పరలోకములో విమోచింపబడినవారికందరికి చెందిన దర్శనమని నేను దీన్ని నమ్ముతున్నా. మనం 7వ అధ్యాయం చదివినప్పుడు, భూమిమీద రక్షింపబడినవారు 144,000 మంది అని మనం మొదట చూచాం. అటు తరువాత పరలోకములో గొఱ్ఱెపిల్ల యెదుటను సింహాసనము యెదుటను నిలిచిన అసంఖ్యాకమగు సమూహం అనుకున్నాం. 7వ అధ్యాయంలోని గొప్ప సమూహము యిది ప్రాథమికంగా ఒకటే దృశ్యంలా ఉంది.[16] ఏదియెలాగున్నా, ఈ దర్శనము యొక్క ప్రాముఖ్యత – అది “ఎప్పుడు” లేక “ఎక్కడ” అనేది కాదు గాని “ఏమి” అనేది: 144,000 జయించినవారు! యోహాను పాఠకులకు పరిశుద్ధాత్మ సందేశమేమంటే, “మృగముచేత భీతిచెందకండి! మీరు నమ్మకంగా ఉన్నట్టయితే, విజయం మీదే!”

ఈ గొప్ప సత్యం విషయంలో మనం ఎప్పుడైనా కండ్లు మూసికొన్నామా? నేను మూసికొన్నానని నేనెరుగుదును, మరియు నా సహోదర సహోదరీల భయభ్రాంతులను నేను చూస్తుండగా, యితరులు కూడా అలాగే చేస్తారని నేను భయపడుతున్నాను. ఈ గొప్ప లేఖన భాగాలను మనం గుర్తుచేసికొంటూ ఉండాలి:[17]

> యెహోవా … మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి … (1 దినవృత్తాంతములు 29:11).

> యుద్ధ దినమునకు గుఱ్ఱములను ఆయత్తపరచుటకద్దు గాని రక్షణ యెహోవా ఆధీనము (సామెతలు 21:31).

> … మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక (1 కొరింథీయులకు 15:57).

> “ప్రభువా, నిశ్చయమైన విజయాన్ని చూచేలా మా కన్నులు తెరువుము!”

## “ప్రభువా, స్తుతి యొక్క విలువను చూచేలా మా కన్నులు తెరువుము” (14:2, 3)

వారు సీయోను పర్వతము మీద నిలిచియున్నప్పుడు, ఆ 144,000 మంది ఏమి చేస్తూ ఉన్నారు? సహించిన బాధలను తిరిగి లెక్కించుకొంటున్నారా? ఎవరు ఎక్కువగా శ్రమపొందారో తీర్మానించుకొనడానికి వారు పోటీపడుతున్నారా? లేదు, వారు ఉత్సహించుతున్నారు, విజయగీతం పాడుతున్నారు. యోహాను యిలా రాశాడు, “మరియు విస్తారమైన జలముల ధ్వనితోను గొప్ప ఉరుము ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోకమునుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము వీణెలు వాయించుచున్న వైణికుల నాదమును పోలినది” (2 వ.).

యోహాను ఒక మహా గంభీరమైన పల్లవిని విన్నాడు,[18] అది ఎంత గంభీరమైనదంటే – అది ఉరుము ధ్వనితో సమానమైయుంది, విస్తార జలప్రవాహమువంటి లయతోను, నిపుణులైన వైణికులు వాయించుతున్నంత మధురముగాను ఉంది. అపొస్తలుడు నిజమైన జలముల, ఉరుము, వైణికుల ధ్వనిని వినలేదు; ఇవి కేవలం వారు పాడిన పాటను వర్ణించే ఉపమానములు మాత్రమే.[19] కొన్ని వందలమంది పాఠకులు పాడే పల్లవుల శక్తిని మాధుర్యాన్ని వినే నేను ముగ్ధుడనైపోయాను. 144,000 మంది స్తుతి చెల్లించుటలో తమ స్వరములను ఏకముగా కలిపిన దృశ్యాన్ని నీవు ఊహించగలవా?

ఈ కచ్చేరికి “శ్రోతలు,” “సింహాసనము … నాలుగు జీవులు, పెద్దలు”[20] (3బి వ.). 4వ అధ్యాయంలోని సింహాసనపు దృశ్యానికి మనం తిరిగి వచ్చాం – మరొకమారు తండ్రి సన్నిధికి.[21]

144,000[22] మంది పాడే పాటను “క్రొత్త పాట” అని అన్నారు (3ఎ వ.). దేవుని స్తుతించే పాటను పాత నిబంధనలో “క్రొత్త పాట” అని తరచుగా సూచించేవారు (కీర్తన 33:3; 96:1; 149:1), అందులో ప్రత్యేకించి విజయానికి విడుదలకు స్తుతి చేసేది (కీర్తన 40:1–3; 144:9–11). ఉదాహరణకు, కీర్తన 98:1ని చూడు, “యెహోవా ఆశ్చర్యకార్యములు చేసియున్నాడు ఆయననుగూర్చి క్రొత్తకీర్తన పాడుడి. ఆయన దక్షిణ హస్తము ఆయన పరిశుద్ధ బాహువు ఆయనకు విజయము కలుగజేసియున్నది” అంటూ దావీదు వ్రాశాడు. ప్రతి పాట “క్రొత్తదే,” ఎందుకంటే ప్రతి విజయమును విశిష్టమైనదే.

మనం 5వ అధ్యాయం చదివినప్పుడు, గొఱ్ఱెపిల్లను స్తుతించుతూ నాలుగు జీవులును పెద్దలును “క్రొత్త పాట” పాడినట్టు మనం విన్నాం. అందులో ఈ మాటలున్నాయి: “నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; …” (9, 10 వచనాలు).[23] 144,000 మంది పాడిన “క్రొత్త పాటకు” ఆలాటి చర్చనీయాంశం[24] ఉందంటే సందేహించనవసరం లేదు. వారు “గొఱ్ఱెపిల్ల రక్తం ద్వారా” జయం పొందారు (12:11)!

“క్రొత్త పాటలోని” అసలైన మాటలు మనకు తెలుపబడలేదు. “… ఆ నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు” అని 14వ అధ్యాయం

అంటుంది (3సి వ.). విజయాన్ని అనుభవించినవారే తప్ప ఆ విజయగీతాన్ని మరెవ్వరూ "నేర్చుకోలేరు." Daniel Russell చెప్పినట్టు, "వ్యక్తపరచడానికి ముందు అనుభవం కావాలి"[25] ఈ ఆలోచనను Myer Pearlman పెంచాడు: "మనం నిజంగా దాన్ని వ్యక్తపరచక ముందు సత్యాన్ని అనుభవించాలి."[26]

ఒక సందర్భంలో, పేరుగాంచిన గొప్ప కళాకారులు పాడిన పాటలను నిపుణులైన పిల్లలు పాడే ప్రోగ్రాముకు నేను హాజరయ్యాను. అసలైన పాటకుల గాత్రపు కళలను, వారి కదలికలను సహా వీరు అనుకరిస్తున్నారు. నాకు వింతగా తోచింది ఏమంటే - తరచుగా పాటలు ప్రేమను గూర్చినవి, హృదయం పగలడం, మితిలేని నిరాశ అందులో ఉన్నాయి. ఆ ప్రదర్శనను ఎంజాయ్ చేశాను, కాని ఆ చిన్న పిల్లలు ఏమి పాడుతున్నారో వారికే అర్థం కాకుండా ఉంది. వారు మాటలను, గానమును నేర్చుకొనియుండవచ్చు, కాని వారు ఆ పాటలను నేర్చుకోలేదు. ఆ పాటలలో ఉద్వేగాన్ని వారు అనుభవించే పర్యంతం వారు ఆ పాటలను ఎన్నడూ నేర్చుకోలేరు.

ఈ 144,000 మంది "భూలోకములోనుండి కొనబడినవారు"[27] (3డి వ.). వారు ప్రభువైన యేసు రక్తమువలన రక్షింపబడినవారు. మహా శ్రమలను వారు దాటి వచ్చారు. వారు జయోత్సవంతో గొఱ్ఱెపిల్లతో పాటు నిలిచారు. విజయమంటే ఏమో వారెరుగుదురు. ఇంకెవ్వరికి అది తెలియదు. అందువలన వారి "క్రొత్త పాటను" ఎవరును నేర్చుకొన జాలరు.

2, 3 వచనాలను మనం వదలి వెళ్లకముందు దేవునికి స్తుతి పాడుటవలన 144,000 మంది తమ విజయాన్ని కొనియాడుతున్నట్టు మనం గ్రహించడం ప్రాముఖ్యం. ఆరాధించడం సమయాన్ని వ్యర్థం చేయడమని కొందరు తలంచుతారు, కాని 144,000 మంది అలా అనుకొనడం లేదు. కీర్తన అను రెక్కలమీద వారి కృతజ్ఞతలు దేవుని సన్నిధానానికి చేరుకున్నాయి. "గ్రీసు దేశస్థురాలైన తల్లి తన బిడ్డ యింటి కప్పు అంచువరకు వెళ్లాడట. ఆమె పెద్దగా కేకవేస్తే [బిడ్డ] ఉలిక్కిపడి క్రిందపడేలా [వాన్ని] చేస్తుంది. ఎరుకైన స్తుతి గీతాన్ని గళమెత్తి పాడి ఆ పసికూనను తన వైపుకు ఆకర్షించుకుందని మనకు చెప్పారు."[28] మనలను సృజించినవాని సన్నిధికి స్తుతి గీతములు సహజంగానే ఆకర్షిస్తాయి. స్తుతి మన హృదయాలను లేవనెత్తి మనకు బలమునిస్తుంది.

"ప్రభువా, స్తుతియొక్క విలువను చూచేలా మా కన్నులు తెరువుము."

## "ప్రభువా, శీలము యొక్క ప్రాముఖ్యతను చూచేలా మా కన్నులు తెరువుము" (14:4, 5)

కాలేజి కోరస్ కొరకు ఒకనాడు ఆడిటోరియం వద్ద ఉన్నాను. తమ చేతుల్లో షీట్ మ్యూజిక్ విద్యార్థులు వచ్చారు. కొందరైతే వారి హంగామాతో వచ్చారు. వారి పాట వినిపించబడక ముందు ఒంటరి స్థలాలను వెదకుకొని స్వర సాధన చేయ ప్రయత్నించారు. చివరికి, సంగీత జ్ఞానం కలిగి, కొంత స్థాయికి సంగీత కళ గలవారే కోరస్‌కు ఎన్నిక చేయబడ్డారు. ఏదియెలాగున్నా, అధ్యాయం 14లోని గంభీరమైన గాయక సమూహానికి

సంబంధించి, "నీవు పాడగలవా?" అనేది ప్రశ్న కాదు. లేదా "ఏ మేరకు సంగీత శిక్షణ నీవు కలిగియున్నావు?" అనేది కాదు, గాని "నీవు ఎలాటి వ్యక్తివి?" అనేదే. యోహాను యిలా అన్నాడు,

> వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు. వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనింద్యులు (4, 5 వచనాలు).

కొందరు 144,000 అక్షరార్థంగా తీసికో చూచారు.[29] ఉదాహరణకు 144,000 మంది ఆత్మ సంబంధమైన సంఘ శ్రేష్ఠులు – వారు మాత్రమే పరలోకానికి వెళ్లతారని కొందరంటారు. నమ్మకస్థులలో మిగిలినవారు, పునః నిర్మాణం గావించిన భూమితో సంతృప్తిపడాలని వారంటారు. "144,000" అనే సంఖ్యను వారు అక్షరార్థం చేశారంటే, క్రమబద్ధంగా ఉండడానికిగాను తక్కిన సింబాలిజం కూడా అక్షరార్థమని వారంగీకరించాలి. 7వ అధ్యాయం ప్రకారం 144,000లో అందరు యూదులే, మరియు 14వ అధ్యాయం ప్రకారం, 144,000 మంది లైంగిక సంబంధం ఎన్నడూ లేనివారు: 144,000 మంది యూదుల్లోని పురుష కన్యకలు! ఈ యోగ్యతా షరత్తులు నేనెరిగిన ప్రతివానిని తొలగిస్తాయి – సంఖ్య అక్షరార్థమని చెప్పే గ్రూపు నాయకులను సహా.

సూపర్ సెయింట్స్‌ను వర్ణించడం 4, 5 వచనాల ఉద్దేశం కాదు. కాని మృగము మీద విజయం పొందడానికి అవసరమైన శీలం కావలసిన అవసరముంది.

## నమ్మకమైనవారు

ఈ మొదటి లక్షణము ఈ మాటల్లో వ్యక్తపరచబడింది: "వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగనివారైయుండి" (4ఎ వ.) ఆది భాషలో (గ్రీకులో) ఈ ప్రతిపాదనలో చివరి భాగం యిలా ఉంది, "వీరు కన్యకలు" (KJV చూడు).

విచిత్రంగా, యోహాను మాటలను అక్షరార్థంగా చాలమంది కామెంటేటర్స్ (వ్యాఖ్యానకర్తలు) తీసికొని, వైవాహిక జీవితం కంటె వివాహ రహిత జీవితము ఎక్కువ భక్తి గలదని యోహాను తలంచినట్టు వాదిస్తారు.[30] ఈ విశ్వాసం తరువాత లేచింది,[31] అది ఆది సంఘములో లేదు. బైబిలు ఆరంభంనుండి అంతంవరకు, వివాహము పరిశుద్ధమైనదిగాను ధన్యకరమైనదిగాను భావింపబడింది. వివాహరహితమైన స్థితిలో ఆదాము ఉన్నప్పుడు, "నరుడు వంటరిగా ఉండుట మంచిది కాదు వానికొరకు సాటియైన సహాయము చేయుదును" అని దేవుడు అన్నాడు (ఆదికాండము 2:18). సంఘంతో క్రీస్తుకు ఉన్న సంబంధాన్ని భార్యతో భర్తకున్న సంబంధానితో పౌలు పోలిక చేశాడు (ఎఫెసీయులకు 5:22-33).[32] ప్రభువు సంఘము యొక్క నాయకులు వివాహితులై ఉండాలి (1 తిమోతి 3:2; తీతు 1:6).[33] "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగా"

ఉండవలెనని (హెబ్రీయులకు 13:4ఎ) హెబ్రీయులకు వ్రాసిన రచయిత అన్నాడు.[34]

దాని సందర్భంలో తీసికొంటే, 4వ వచనం యొక్క ప్రారంభపు మాటలు ఆత్మ సంబంధమైన పవిత్రతను సూచిస్తున్నాయి. పాత నిబంధనలో, ఇశ్రాయేలు దేవుని పెండ్లి కుమార్తెగా సూచింపబడింది. ఆమె నమ్మకత్వము లేనిదైతే వ్యభిచారం చేసినట్టు చెప్పబడింది. (యిర్మీయా 3:6; హోషేయ 4:12 చూడు.) క్రొత్త నిబంధనలో సంఘమును గూర్చి కూడ అదే పోలిక ఉపయోగింపబడింది. సంఘ సభ్యులతో పౌలు యిలా చెప్పాడు, "దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను; ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని" (2 కొరింథీయులకు 11:2).[35] నమ్మకస్థులుగా ఉండని క్రైస్తవులను యాకోబు "వ్యభిచారిణులారా" అని సూచించాడు (యాకోబు 4:4). మనం ప్రస్తుతం చదువుతున్న అధ్యాయంలో, అపవాది యొక్క దుష్టత్వంలో చిక్కుకొని అపవాదిచే జయింపబడుటను "వ్యభిచారము" అని పిలువబడింది (14:8).[36]

సంఘము స్త్రీ లింగపు భాషలో సాధారణంగా మాట్లాడబడుతుండగా (1 కొరింథీలోను, ఎఫెసీలోను, ప్రకటన 12లోను స్త్రీ గాను)[37] తమ్మును తాము పవిత్రముగా ఉంచుకొనిన పురుషులనే అలంకారాన్ని 14:4 ఎందుకు ఉపయోగించిందో కొందరు రచయితలు ఆశ్చర్యపోయారు. దానికి జవాబు 8వ వచనంలో కన్పిస్తుంది, అది మహా బబులోనును సూచిస్తుంది. 17వ అధ్యాయంలో బబులోను వేశ్య అంటే స్త్రీ జాతికి సంబంధించినదిగా చిత్రీకరింపబడింది – వేశ్య జీవితపు ఉద్దేశమేమంటే పురుషులను చెరపడం. ప్రకటన 14:4లోని 144,000 మంది వేశ్య యొక్క పిలుపును అలక్ష్యం చేశారనేది నొక్కి చెప్పబడింది. తేటైన మాటల్లో చెప్పాలంటే, కైసరు ప్రతిమకు వారు తమ మోకాటిని వంచలేదు. వారు ప్రభువునకు నమ్మకస్థులుగా నిలిచియున్నారు!

కొంచెం ముందు, 4వ వచనంలోని ప్రారంభపు పలుకులు ఆత్మ సంబంధమైన పవిత్రతను సూచించుచున్నట్టు చెప్పాను. విగ్రహ సంబంధమైన ఆరాధనతో జతకూడిన అపవిత్రత భావనలో, చక్రవర్తి యొక్క ఆరాధనలో పాల్గొనడంవలన క్రైస్తవుడు ఆత్మ సంబంధమైన వ్యభిచారము జరిగించినట్టయితే, అతడు భౌతికమైన జారత్వం కూడ జరిగించియుండవచ్చు. విజయాన్ని సాధించినవారు ప్రభువునకు అన్ని విధాలా నమ్మకమైనవారని 4వ వచనం నొక్కి చెప్పుతుంది. [జీవితంలో] హృదయ శుద్ధిగలవారు మాత్రమే దేవుని చూస్తారు. (మత్తయి 5:8 చూడు.)

**వెంబడించువారు**

4వ వచనంలో లొలి భాగం విజయాన్ని పొందడంలో వ్యతిరేక యోగ్యతను యిచ్చింది: 144,000 మంది విశేషమైన ఆచరణలను మాననివారైయున్నారు. ఆ వచనములోని తరువాత భాగము అనుకూలమైన అవసరతను యిస్తుంది: "గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు" (4బి వ.).

ప్రాచీన ఎఫెసును నేను సందర్శించినప్పుడు, పట్టణపు నడిమధ్యనే వేశ్యాగృహము యొక్క శిథిలాలు మా టూర్ గ్రూపుకు చూపించబడ్డాయి. ఒక వందో ఎంతో అడుగుల

దూరంలో, సాహసించిన ఒక వేశ్య తన వ్యాపార స్థలాన్ని సూచిస్తూ చలువరాతి రోడ్డులో అడుగుజాడలను చెక్కింది. ఆ అడుగుజాడల ప్రక్కనే, "నన్ను వెంబడించు" అనే మాటలు రాతిలోనికి చెక్కబడ్డాయి. 14:4 యొక్క మొదటి భాగం జయశీలురు "మహా వేశ్యను" వెంబడించలేదని నొక్కి చెప్పింది (17:1); వారు యేసును వెంబడించారని యిప్పుడు చెప్పబడ్డాం.

"నన్ను వెంబడించు"[38] అనేదానికంటె ఎక్కువ డిమాండింగ్ సవాలును ప్రభువు ఎన్నడూ యివ్వలేదు. గతంతోగల సంబంధాలు తెంచుకొని, అన్నిటిలో ఆయనను మొదటిగా ఉంచుకొనడం అనేది యేసును వెంబడించడంతో బంధింపబడియుంది. "-నన్ను వెంబడింప గోరువాడు తన్నుతాను ఉపేక్షించుకొని తన సిలువయెత్తికొని నన్ను వెంబడింపవలెను" అని యేసు యింకను చెప్పుచున్నారు (మార్కు 8:34; 35-37 వచనాలు కూడ చూడు). శ్రమపడడానికిని, మరణించడానికిని సంసిద్ధమై ప్రభువు యొక్క సవాలును స్వీకరించి, ఆ 144,000 మంది ఆయన ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడించారు.

ఆక్షేపణను నేను ఎదురు చూస్తాను: "అయితే నిశ్చయంగా ప్రభువు ఆలాటి సమర్పణను మన యొద్దనుండి ఎదురు చూడరు." నిజమేనా? పేతురు యిలా రాశాడు, "క్రీస్తు కూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచిపోయెను" (1 పేతురు 2:21).

> బెల్జియన్ కాంగో మిషన్ స్టేషన్‌లో ఒక సాయంకాలమందు మార్పుచెందిన ఒక స్థానికుడు ప్రార్థించాడు, "ప్రభువైన యేసూ, నీవు సూదివి, నేను [దారాన్ని]." మిషినెరీకు యిది వింతైన భాషగా ఉంది. అసామాన్యమైన తన మాటలకు అర్థమేమని అతడు ఆ మనిషిని అడిగాడు. స్థానికుడు మిషన్ స్కూలును సందర్శించి, ఆడపిల్లలు కుట్టు మిషన్‌తో కుట్టడం చూడ తటస్థించిందట. తన దృష్టిని ఆకర్షించిందేమంటే, దారం ఎల్లప్పుడు సూదినే వెంబడించడం. అదేవిధంగా, ఆయన ఎక్కడికి వెళ్లితే అక్కడికి అతడు ఆయనను వెంబడించ గోరాడు.[39]

ఆయన మనలను ఎక్కడికి నడిపిస్తే అక్కడికి వెళ్ళుటకు నీవు నేను యేసును వెంబడించవలసియుంటుంది. మరణమునకు సహితం గొఱ్ఱెపిల్లను వెంబడించడానికి 144,000 మంది యిష్టపడినందున, సీయోను పర్వతశిఖరముననున్న విజయ వేదికమీదికి[40] ఆయనను వెంబడింప అనుమతింపబడ్డారు!

**ప్రథమ ఫలములు**

"మరణాంధకారపు లోయలలో" గుండా (కీర్తన 23:4) ఆ 144,000 మంది గొఱ్ఱెపిల్లను వెంబడించియుండవచ్చు, కాని తమ విజయానికి వారు ఘనత తీసికోలేదు. "వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్లకొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు" (4సి వ.) - యేసు రక్తముచేత వారు కొనబడినవారై విమోచింపబడినవారై యున్నారు (అపొస్తలుల కార్యములు 20:28; 1 కొరింథీయులకు 6:19, 20; ఎఫెసీయులకు 1:7; 1 పేతురు 1:18, 19).

"ప్రథమ ఫలములు" అనేది అభిలాషను వ్యక్తపరచేదైయుంది. పాత నిబంధన చదివినవారికి యిది ప్రత్యేకమైన భావాన్ని స్ఫురింపజేస్తుంది. అసలు, కోతలో మొదటిదాన్ని దేవునికి బలిగా తెచ్చేదాన్ని యిది సూచిస్తుంది. మొదటి తేటైన రెఫరెన్సు నిర్గమకాండము 23:19లో ఉంది: "నీ భూమి ప్రథమఫలములో మొదటివాటిని దేవుడైన యెహోవా మందిరమునకు తేవలెను." ఏదియెలాగున్నా, కాలక్రమములో, పంటలో శ్రేష్ఠమైనదానికి ఈ పదం వాడబడింది.[41] ఈ భావంలో, ఇశ్రాయేలీయులలో నమ్మకమైనవారికి యిది వర్తింపజేయబడింది (యిర్మీయా 2:3), నమ్మకమైన క్రైస్తవులకు కూడా (యాకోబు 1:18). పనికిమాలినదానికంటె చెడ్డవారైనట్టు క్రైస్తవులను రోమా సామ్రాజ్యము భావించి యుండవచ్చు. కాని బహు శ్రేష్ఠమైన, అతి నాణ్యమైనవారైనట్టు దేవుడు వారిని లెక్కించాడు.

**అనింద్యులు**

నీ జీవితాన్ని ఆ 144,000 మంది యొక్క గుణగణాలతో పోల్చుకొన్నట్టయితే, చాలని ఫీలింగ్స్‌తో నీవు తడబడుతూ ఉండవచ్చు. అలాగైనట్టయితే, చివరి యోగ్యత పడగొట్టే దెబ్బలా నీమీద పడవచ్చు: "వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనింద్యులు" (5 వ.). NASB "నిందారహితులు" అని అంటే, KJV "దోషం లేనివారు"; RSV "మచ్చలేనివారు"; CEV "నిర్దోషులు" అని చెప్పాయి. "వీరినోట ఏ అబద్ధమును కనబడదు"? "Blameless," "without fault," "spotless," "innocent"? "మన మెన్నడును పరిపూర్ణులము కాలేము గనుక, మనం దానికై ప్రయత్నించే ఏ హేతువు లేదు" అని కేకవేసేలా మనం శోధింపబడవచ్చు!

"నిందారహితులు" అంటే "పరిపూర్ణులనిగాని," "పాపంలేనివారనిగాని" అర్థం కాదు. యోహాను యిలా అన్నాడు, "మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్యముండదు" (1 యోహాను 1:8). దేవునియెదుట మనలను "నిందారహితులుగా" నిలువబెట్టేది మన పాపములను కడిగివేయు క్రీస్తు రక్తమే (1 యోహాను 1:7). "తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను" అని పౌలు కొలస్సీలోని క్రైస్తవులకు తెలియజేశాడు (కొలస్సయులకు 1:22).

అయితే, మనకు చేతనైనంత శ్రేష్ఠముగా కృషి చేస్తామని ఈ పదం గుప్తం చేస్తుంది. "నిందారహితులు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం బలికి ఉపయోగించుటకు తగినది అని అర్థమిస్తుంది.[42] (లేవీయకాండము 22:20 చూడు.) పౌలు మనలో ప్రతి ఒక్కనికి యిలా సవాలు విసిరాడు,

> కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. ఈ పరలోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి (రోమా 12:1, 2).

144,000 మంది యొక్క నిందారాహిత్యమునకు ఉదాహరణ, "వారినోట ఏ అబద్ధమును కనబడలేదు." సత్య సంధత్వము ప్రభువుచే ఎల్లప్పుడును విలువగా ఎంచబడుతుంది (కీర్తన 32:2; యెషయా 53:9; జెఫన్యా 3:13; 1 పేతురు 2:22; ప్రకటన 22:15), అయితే యోహాను దినాల్లో అబద్ధమాడాలనే శోధన బహు బలీయంగా ఉండింది: కైసరు "ప్రభువు" అని పిలువుమని క్రైస్తవునికి చెప్పబడినప్పుడు, "తప్పక, నేను చావాలని దేవుడు కోరడు. నా భార్య, పిల్లలు నామీద ఆధారపడ్డారు. నేను ఈ రోమా అధికారులను మోసగించినట్టయితే, నేను క్రైస్తవుడిగా బ్రదుకవచ్చు, క్రైస్తవుడిగా ఆరాధన చేయవచ్చు, క్రైస్తవుడిగా సేవించవచ్చు. తప్పక దేవుడు నన్ను చావగోరడు" అని రీజన్ చేయడం బహు తేలిక. ఈలాటి శోధన విషయంలోనో ఏమో, "... అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" అని పరిశుద్ధాత్మ తేటగా పలికించాడు (21:8).[43] అబద్ధపు నాలుక ఎన్నడును విజయగీతం పాడలేదు!

రక్షింపబడినవారి శీలాన్ని 4, 5 వచనాలు బయలుపరచుతున్నాయి; మనం ఏలాటి క్రైస్తవులమైయుండాలో అవి తెలుపుతాయి. ఈ వచనాలు నిన్ను నిరాశపరచవుగాని శ్రేష్ఠ వ్యక్తివైయుండడానికి అవి సవాలు చేస్తాయి.

> లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో అపొల్లో విగ్రహం ఉంది. పురుషత్వానికి అపొల్లో గంభీరమైన మాదిరి. విగ్రహంవైపు చూచుకొంటూ వెళ్లేవారిని వారు కనిపెట్టారు. తగ్గించుకొని మనుష్యులు హీనంగా లోపలికి వెళ్లతారు. తిరిగి వెళ్లేటప్పుడు వారు ప్రవేశించినప్పటికంటె నిటారుగా వెళ్లతారు. మనం ఏమైయుండాలో దానితో మానక ముఖా ముఖిగా ఎదుర్కొంటే, అంతకుముందున్న దానికంటే ఎక్కువ నిటారుగా వెళ్ళవచ్చు.[44]

"ప్రభువా, శీలము యొక్క ప్రాముఖ్యతను చూచేలా మా కన్నులు తెరువుము."

## ముగింపు

"ఇదిగో నేను చూడగా" అనే మాటలతో ప్రకటన 14లోని మూడు భాగాలు ఆరంభమౌతాయని నేను ముందుగా ప్రస్తావించాను. నేను ఈ అధ్యాయము చదువు తున్నప్పుడు, దర్శనములో ప్రతిదానివైపు చూడనవసరం కలిగియుండడం మాత్రమే గాక, అతడు పైకి కూడ చూడవలసియుండేదని నాకు తట్టింది.[45] మొదటి భాగంలో, సీయోను పర్వతంపైకి అతడు చూడవలసి వచ్చింది (1 వ.). రెండవ భాగంలో, ముగ్గురు దూతలు తమ ప్రకటనలు చేయగా చూడను పరలోకంవైపు వీక్షించవలసి వచ్చేది (6 వ.). మూడవ భాగంలో, మనుష్య కుమారుడు కూర్చుండిన మేఘంమీదికి తాను చూడవలసి వచ్చేది (14 వ.). ఇక్కడ మనకు ఒక పాఠం ఉండవచ్చు: మన చుట్టు ఏమి జరుగుతుందో దానంతటితో మనం కలతపరచబడినప్పుడు, మనపైన ఏమి జరుగుతుందో చూడ మన కన్నులు పైకి ఎత్తవలసియుంటుంది. కీర్తన రచయిత యిలా రాశాడు:

కొండలతట్టు నా కన్నులెత్తుచున్నాను నాకు సహాయము ఎక్కడనుండి వచ్చును? యెహోవావలననే నాకు సహాయము కలుగును. ఆయన భూమ్యాకాశములను సృజించినవాడు. ఆయన నీ పాదము తొట్రిల్లనియ్యడు నిన్ను కాపాడువాడు కునుకడు. ... యెహోవాయే నిన్ను కాపాడువాడు నీ కుడిప్రక్కన యెహోవా నీకు నీడగా ఉండును. పగలు ఎండ దెబ్బయైనను నీకు తగులదు రాత్రి వెన్నెల దెబ్బయైనను నీకు తగులదు. ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును ఆయన నీ ప్రాణమును కాపాడును ఇది మొదలుకొని నిరంతరము నీ రాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును (కీర్తన 121:1–8).

"దృక్పథము చెడ్డగా కన్పించినప్పుడు, పైకి చూడు" అని ఒక వ్యక్తి అన్నాడు. "ప్రభువా, అలాటి సరియైన మనో భావమును చూచేలా మా కన్నులు తెరువుము!"[46]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

13, 14 అధ్యాయాలను నీవు పోల్చినట్టయితే, అనేక తారతమ్యాలు కన్పిస్తాయి: రెండు మృగాలు, ఒకటి సముద్రమునుండి మరొకటి భూమిమీదనుండి వస్తాయి. గొఱ్ఱెపిల్లయైతే పర్వత శిఖరం మీద ఉంది. నకిలీ గొఱ్ఱెపిల్లచేత జనాలు మోసపరచబడ్డాయి; 144,000 మంది నిజమైన గొఱ్ఱెపిల్లను వెంబడించారు. మూకకు (జనుల గుంపుకు) తమ నొసళ్లమీద గురుతు వేయబడింది; రక్షింపబడినవారికి వారి నొసటిమీద పేర్లున్నాయి. "ఈ మృగమునకు సాటియెవడు?" అని ఆ గుంపులు పాడాయి; విమోచింపబడినవారు క్రొత్త పాట పాడారు. తారతమ్యాలు అధ్యాయమంతటిలో కొనసాగింది; మిగిలిన తారతమ్యాలు తరువాత రెండు పాఠాలలో చూస్తాం. ఉదాహరణకు, మృగాన్ని వెంబడించినవారు భద్రంగా ఉన్నట్టు కన్పిస్తారు. కాని నిజమైన భద్రతగలవారు గొఱ్ఱెపిల్లను వెంబడించినవారే. ఈ వ్యత్యాసాలను చూపడానికి నీవు ఒక చార్టు వేయవచ్చు.

---

సూచనలు

[1]The KJV, RSV యింకను పలు తర్జుమాలలో యిక్కడ "సిరియా" అని ఉంది (2 రాజులు 6:11). సిరియా, లేక ఆరాము అనేది పాలస్తీనాకు ఉత్తరమున ఉంది. [2]14వ అధ్యాయాన్ని కొందరు ఏడు భాగాలుగా విభజిస్తారు. "ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు" చూడు. [3]ఆది భాషలో, 1, 6, మరియు 14 వచనాలు "మరియు నేను చూడగా" అనే మాటలు అవే గ్రీకు పదాలు ఉపయోగించబడ్డాయి. The NASB has "I looked" in verse 1 and 14, but "I saw" in verse 6. [4]"మధ్యాకాశపు ప్రసంగ వేదిక," "కోత కాలము!" అనే పాఠములను చూడు. [5]దాన్ని అర్థం చేసికొనే ఏ శ్రోతలనైనా "zombie-like devotees" ప్రయోగం ఉపయోగించి చిత్రించవచ్చు (Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series [Lubbock, Tex.: International Biblical Resources, 1976], 214). [6]"And behold" ("మరియు చూడగా") అని 1, 14 వచనాల్లోని మాటలు రాబోవు దర్శనం యొక్క ఉలికిపడే స్వభావాన్ని నొక్కి చెప్పుతున్నాయి. [7]"తుఫాను నడుమ నిశ్చలత" అని ప్రకటన 2వ పుస్తకంలో కన్పించే పాఠాన్ని చూడు. [8]"144,000" యొక్క సింబాలిక్ భావం కొరకు ప్రకటన 1వ పుస్తకంలో కన్పించే

"ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనేదానిలోను, ప్రకటన 2వ పుస్తకంలో కన్పించే "తుఫాను నడుమ నిశ్చలత" అనే పాఠంలోను చూడు. [9]2 సమూయేలు 5:6–10; 1 రాజులు 8:1; 1 దినవృత్తాంతములు 11:5లను చూడు. రాను రాను "సీయోను" మరియు "యెరూషలేము" అనే పదాలు పర్యాయ పదాలుగా ఉపయోగించబడ్డాయి (2 రాజులు 19:21, 31; యెషయా 2:3). "సీయోను" అనేది దావీదు పురము (1 రాజులు 8:1; 2 దినవృత్తాంతములు 5:2). [10]యూదులు సీయోనును ఎలా అభినందించారో కనుగొనడానికి కంకార్డెన్స్‌లో "సీయోను" అనే పదాన్ని చూడు. ప్రత్యేకించి, ఈ పద ప్రయోగాన్ని కీర్తనలు, ప్రవక్తలలో చూడు. ఉదాహరణకు, కీర్తనలు 9:11; 48:2, 3; 76:2; 87:2; 125:1; 132:13లను చదువు.

[11]ప్రవక్తలచే "సీయోను" ఉపయోగింపబడింది, యెషయా 2:2–4; 40:9; యోవేలు 2:32; మీకా 4:2; జెకర్యా 8:1–3. [12]ఈ లేఖన భాగం దేవుని రాజ్యాన్ని గూర్చి మాట్లాడుతుంది. పరలోక విషయం, భూలోక విషయం కూడ మాట్లాడుతుంది. భూ సంబంధమైన దృశ్యంలో అది సంఘము, పరలోక సంబంధమైన దృష్టిలో మనం సాధారణంగా ఆలోచించేది పరలోకము. ఈ లేఖనంలో చివరి భాగం, రాజ్య పౌరత్వం యొక్క వివరాలు అందులో దేవదూతలు నరులు చేర్చబడ్డారు. కొంత మంది ప్రజలు యింకను భూమిమీద ఉన్నారు, కొందరైతే ముందుగానే చనిపోయారు. [13]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 132. సీయోనును వెయ్యేండ్ల పరిపాలనా రచయితలు "వెయ్యేండ్ల పరిపాలన చేయు భూ సంబంధమైన చోటుగా భావించుతారు. … కాని ఆ దృశ్యమంతా పరలోకపు సింహాసనం ఎదుట చేయబడే స్తుతియైయుంది" (Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977], 267). [14]సీయోను పర్వత దృశ్యాన్ని "యుద్ధం కొరకు" సిద్ధపడుటలో "ప్రభువు తన సైన్యాన్ని సమకూర్చుకొనుట" ప్రకటన తరువాత చిత్రించారు. [15]144,000 మంది సంఘమునుండి ఏరుకొనబడిన "గుంపని" కొందరు వ్యాఖ్యానకర్తలు అన్నారు. వీరందరు హతసాక్షులని కొందరు నొక్కి పలుకుతారు. నమ్మకమైన తన యితర పిల్లలకంటె హతసాక్షులను దేవుడు అధికముగా గౌరవించినట్టు ఏ సూచనాలేదు. 144,000 అందరు మరణించడానికి సిద్ధపడినవారని మనం క్షేమంగా చెప్పవచ్చు. నిజంగా వారు అలా చేయడానికి పిలువబడ్డారో లేదో (తెలియదు). [16]ఇతర వాదనలు చేయవచ్చు: వీరు "భూలోకమునుండి కొనబడినవారు" (14:3); వారు "జయించినవారి" బహుమానాన్ని పొందారు. [17]1 కొరింథీయులకు 15:54; 1 యోహాను 5:4లను కూడ చూడు. [18]"స్వరము" అనేది ఏక వచనం; అయితే 3వ వచనంలో "వారు" అని చెప్పబడింది గనుక "స్వరము" అనేది పల్లవి అయ్యుండవచ్చు. "స్వరము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *phone* ("pho-nay" అని ఉచ్చరింపబడింది), శబ్దము అనడానికి యిది సాధారణ పదం. (ఈ గ్రీకు పదం "telephone, microphone" అనే మాటల్లో గుర్తింపవచ్చు.) [19]ప్రకటన 2వ పుస్తకంలో కన్పించే "యోగ్యమైన గొఱ్ఱెపిల్ల" అనే పాఠంలో వీణల సింబల్ నోట్సును చూడు. [20]మనం అధ్యాయం 4ను చదివినప్పుడు, జయించిన క్రైస్తవులను పెద్దలు సూచింపవచ్చునని అనుకున్నాం. 14వ అధ్యాయంలో ఈ వ్యాఖ్యానం కొంత సమస్యను ఎదుర్కొంటుంది. ఎందుకంటె 144,000 మంది కూడ జయించిన క్రైస్తవులను సూచించునట్టు అనుకున్నాం. ఈ దృక్పథాన్ని ఆలోచించు: "24 పెద్దలు సంఘాన్ని సూచిస్తూ, 144,000 మంది సంఘమనేవారి ముందు పాడతారా? కావచ్చు. ప్రతి చిత్రానికి దాని సొంత పాయింటు ఉంది. సంఘము స్త్రీగాను, పట్టణముగాను ఉండగలదా? వివాహితురాలైన భార్యగాను, ప్రధానం చేయబడిన కన్యగాను ఉండగలదా?" (McGuiggan, 217). మనం 12వ అధ్యాయాన్ని చదివినప్పుడు, ఆ అధ్యాయం అంతములో సంఘము స్త్రీగాను, ఆమె బిడ్డగాను రెప్రెసెంట్ చేయబడినట్టు చూచాం. అందువలన, పెద్దలును, 144,000 మందియు కేవలం ఒకే విషయాన్ని రెండు వ్యత్యాసమైన మార్గాల్లో చూడదమైయుందని (McGuiggan) సలహా యిచ్చాడు.

[21]పర్వతము యొక్క దర్శనమును సింహాసనము యొక్క దర్శనమును సరిగా ఎలా మిశ్రమం చేయబడుతున్నాయో మనం చెప్పబడలేదు. పరలోకాన్ని మరోవిధంగా చెప్పడమే సీనాయి పర్వతమని ఈ ఊహ, అక్కడ దేవుని సింహాసనముంది. పర్వతము మీదనున్న 144,000 మంది సింహాసనమువైపు తేరి చూస్తున్నట్టు కొందరు చిత్రించారు. [22]"స్వరము" దేవదూతలదనియు, దేవదూతలు 144,000 మందికి "క్రొత్త పాట" నేర్పారనియు కొందరు నమ్ముతారు. సామాన్యమైనదియు, బహు సహజమైనదియునైన వ్యాఖ్యానమేమంటే, పరలోకపు పల్లవి 144,000 మందిది, విజయాన్ని అనుభవించినవారు వీరే. [23]ప్రకటన పుస్తకం 2లో "యోగ్యమైన గొఱ్ఱెపిల్ల" అనే పాఠంలో కన్పించే "క్రొత్త పాటపై" కామెంట్స్ చూడు. [24]"క్రొత్త పాటను" గూర్చిన మరొక విషయం 144,000 మంది పాడారు. తరువాత అధ్యాయం 15:2–4లో విజయ గీతమును గూర్చి చూడు. [25]Daniel Russell, *Preaching the Apocalypse* (New York: The Abingdon Press, 1935), 185. [26]Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: Gospel Publishing House, 1941), 127. సంబంధిత చర్చ కొరకు

"క్రొత్త పేరు అనే నోట్సు చూడు. ... పొందినవానికి తప్ప మరెవనికిని తెలియదు" (2:17) "పాపపు నగరిలోని సంఘం" అని ప్రకటన 1వ పుస్తకంలో ఉంది. [27]"భూలోకములోనుండి కొనబడినవారు" అనే ప్రయోగం, వారు యికను భూమిమీద లేరని సూచింపవచ్చు. లేదా క్రీస్తు రక్తము వారిని భూమిమీదనుండి వేరు చేసిందని కావచ్చు (యోహాను 17:16). [28]Pearlman, 127. [29]"144,000" మందిని అక్షరార్థంగా యెహోవా సాక్షులు ఉపదేశిస్తారు. సెవెంత్ డే ఎడ్వెంటిస్టులు 144,000 మంది అక్షరార్థమైనట్టు నమ్ముతారని, వారి సంఖ్యకు అంతకంటె ఎక్కువైన తరువాత వారు ఆ భావనను మానుకున్నారని నేను విన్నాను. [30]వీరందరు కథోలిక్ వ్యాఖ్యానకర్తలు కారు; కొందరు ప్రొటెస్టాంట్‌వారు, మరి కొందరు "లిబర్ల్" ప్రొటెస్టాంట్‌వారు ఉన్నారు. యోహాను ఆ స్థితిని చూపినందుకు యోహానుకు వెర్రిపట్టిందని, అయితే ఈ భాగంలో వివాహ రాహిత్య అవసరతను అతడు ఉపదేశిస్తున్నాడని వారు నిగ్గదీశారు.

[31]ఇది పౌలుచే ముందుగా చెప్పబడింది (1 తిమోతి 4:3), సన్యాసుల మఠాలు, కాన్వెంటుల స్థాపనకు దారితీసింది. [32]"ఇప్పటి ఇబ్బందిని బట్టి పురుషుడు తానున్న స్థితిలోనే ఉండుట మేలని తలంచుచున్నాను" అని పౌలు ఒక సందర్భంలో రాశాడు (1 కొరింథీయులకు 7:26) – అంటే పెండ్లి కాని స్థితిలో (1 కొరింథీయులు 7:1 చూడు). అయినా, ప్రత్యేకమైన స్థితికి ప్రత్యేకమైన సలహాయేగాని, వివాహాన్ని పూర్ణంగా ఖండించడం కాదు. [33]సంఘము యొక్క తొలి నాయకులు వివాహితులు (మార్కు 1:30; 1 కొరింథీయులకు 9:5). [34]నా భావాన్ని మితిమించి చెప్పడంలేదు. వివాహరహిత స్థితికంటె ఎక్కువ పరిశుద్ధమైనది కాదు. లేదా వివాహపు స్థితి, వివాహరహిత స్థితికంటె ఎక్కువ పరిశుద్ధమైనదీ కాదు. పెండ్లి కానివారు ప్రభువుకు ప్రత్యేకమైన సేవ చేయవచ్చు. (మత్తయి 19:10–12 చూడు.) [35]ఎఫెసీయులకు 5:25–27 కూడ చూడు. రోమా 7:4 క్రైస్తవులు క్రీస్తుకు వివాహం చేయబడినట్టు చెప్పబడ్డారు. [36]NASB "immorality" అని అన్నది, కాని ఉపయోగింపబడిన గ్రీకు మాట *porneia* "జారత్వమునకు" సంబంధించిన మాట (KJVని చూడు). విగ్రహారాధన immoralityగా ప్రకటనలోని యితర భాగాలు 17:2, 4; 18:3, 9; 19:2 చూడు. [37]14:1–5 ప్రభువు యొక్క సైన్యము అని ఒప్పింపబడినవారు ఏమంటారంటే – పాత నిబంధనలో, యుద్ధానికి ముందు సైనికులు లైంగిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచిస్తారు. (ద్వితీయోపదేశకాండము 23:9, 10 చూడు.) ఇక్కడ ఉపయోగింపబడిన వర్ణనకు పూర్వగాథ యిదియని వారు నమ్ముతారు. [38]మార్కు 2:14; 10:21; లూకా 9:59; యోహాను 1:43, 21:19–22లను చూడు. [39]David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* (St. Louis, Mo.: Concordia Publishing House, 1988), 80 అచ్చంగా వేయబడిన ప్రయోగం ఏమంటే "I am the cotton": కొన్ని దేశాల్లో "దూది" "దారాన్ని" సూచిస్తుంది. నీ శ్రోతలకు తెలిసిన పదాన్ని ఉపయోగించు. [40]విజయవేదిక అనేదాన్ని నేను వివరించలేదు ఎందుకంటె అనేకమంది లోకంలో అర్థం చేసికోలేకపోవచ్చు. నీ శ్రోతలకు పరిచయమైనదానిని ఉపయోగించు. 14:1–5లోని దృశ్యాన్ని పరుగు పందెములో విజయాన్ని సాధించినదానితో పోల్చి వివరించు.

[41]"ప్రథమ ఫలములు" అనే ప్రయోగం 144,000 మంది క్రైస్తవులకందరికి ప్రతినిధులుగా ఉండరని, సంఘారంభపు తొలి శతాబ్దాలలో నమ్మకంగా ఉండి చనిపోయినవారికి మాత్రమే వర్తిస్తుందని కొందరు అంటారు. ఈ భావం సరియే కావచ్చు. ప్రథమ ఫలములు అనేదానికి ఈలాటి ఒక సందర్భం ఉండవచ్చు. (రోమా 16:5; KJV; 1 కొరింథీయులకు 15:23; 16:15లను చూడు.) ఏదియెలాగున్నా, ఒక రచయిత యిలా అన్నాడు: "మతపరము కాని ఉపయోగానికి ముందు 'తొలి ఫలములు' తొలిగా దేవునికి అర్పించడమనే భావంతో అసలు గ్రీకు పదం ఉన్నా, సెప్టూజంటులో LXX అది ఏ మాత్రమును అర్పణముకంటెను లేక వరముకంటెను ఎక్కువయ్యింది కాదు" (Mounce, 271). [42]"Blameless" అని ప్రకటన 14:5లో తర్జుమా చేయబడిన గ్రీకు పదం "unblemished" అని 1 పేతురు 1:19లో ఉంది. [43]21:27ను కూడ చూడు. [44]McGuiggan, 217. [45]ప్రకటన, 2వ పుస్తకంలో కన్పించే "సంగతులను అవలోకనంలో ఉంచుట" అనే పాఠంలో మొదటి మెయిన్ పాయింటును చూడు. [46]నీవు ఈ పాఠాన్ని ప్రసంగంగా చేసినట్టయితే, వారి పేర్లు జీవగ్రంథములో ఉండేలా నిశ్చయం చేసికోమని నీ శ్రోతలకు చెప్పు. వారు బాప్తిస్మం పొందనట్టయితే, అపొస్తలుల కార్యములు 2ని జ్ఞాపకం చేయి. అక్కడ నమ్మినవారు బాప్తిస్మం పొంది ప్రభువుచే వారు ఆయన సంఘానికి చేర్చబడ్డారు (38, 41, 47 వచనాలు). సంఘము రక్షింపబడిన జనులైనందున, ఆ సంఖ్యతో చేర్చబడినప్పుడు, రక్షింపబడిన జాబితాతో చేర్చబడింది. నీ శ్రోతల్లో కొందరు బాప్తిస్మం పొందినా నమ్మకంగా లేనివారైతే, జీవగ్రంథంలోనుండి పేరు తుడిచివేయబడే పరిస్థితి ఉందని జ్ఞాపకం చేయి (నిర్గమకాండము 32:32; ప్రకటన 3:5), వారు పునరుద్ధరించబడేలా ప్రోత్సహించు (అపొస్తలుల కార్యములు 8:22, 23; యాకోబు 5:16). ఒకని సంబంధం ప్రభువుతో నమ్మకంగా ఉన్నప్పుడే వాడు ప్రభువుమీద ఆనుకోగలడు. 144,000 మంది మీద ఉన్న విషయాన్ని నీవు రివ్యూ చేయవచ్చు.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 2 రాజులు 6నుండి ఎలీషా సేవకుని కథను రివ్యూ చేయుము. "మన కన్నులు ఎప్పుడైనా తెరువబడవలసియున్నదా?"
2. 14వ అధ్యాయంలోని గొఱ్ఱెపిల్ల ఎవరు?
3. 144,000 మంది ఎవరు?
4. గొఱ్ఱెపిల్ల నామమును దేవుని నామమును నొసళ్లయందు ఆ 144,000 మంది కలిగియుండడంలో ప్రాముఖ్యమేమి?
5. సీయోను పర్వతము యొక్క క్లుప్త చరిత్రనిమ్ము – అది దేన్ని సూచింపవచ్చింది? 14వ అధ్యాయంలోని సీనాయి పర్వతం భూ సంబంధమైనదా లేక ఆత్మ సంబంధమైన భావనా?
6. సీయోను పర్వతంమీద ఆ 144,000 మంది ఏమి చేస్తున్నారు? దేవునికి స్తుతిగానము చేయుటలో విలువ ఉందా? అయితే, ఏమి?
7. వారి కీర్తన ఏ భావంలో "క్రొత్త కీర్తన?"
8. 144,000 మంది తప్ప ఆ కీర్తనను ఎవరును ఎందుకు నేర్చుకొనలేరు?
9. 4వ వచనం మొదటి భాగం – వివాహం చేసికొన్న స్థితికంటె వివాహ రహిత స్థితి శ్రేష్ఠమైనదని ఉపదేశిస్తుందా?
10. నిజంగా ప్రభువైన యేసును వెంబడించడంలో ఏమి చిక్కుబడియుంది?
11. "ప్రథమ ఫలములు" అనే ప్రయోగానికి అసలు అర్థం వివరించు. అది ఎలాటి అర్థానికి వచ్చింది?
12. ఏ భావంలో ఒక దేవుని బిడ్డ "నిర్దోషిగా" ఉండగలడు?
13. దాని వెల ఎంతైనా, సత్య సంబంధిగా ఉండడంలోని ప్రాముఖ్యత చర్చించు.



144,000 మందితో గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతం మీద నిలిచియుండడం (14:1)